ChimataMusic.com

# గోరంత దీపం.. కొండంత వెలుగు

**చిత్రం: గోరంత దీపం (1978)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

గోరంత దీపం.. కొండంత వెలుగు...

చిగురంత ఆశ.. జగమంత వెలుగు!!

గోరంత దీపం.. కొండంత వెలుగు...

చిగురంత ఆశ.. జగమంత వెలుగు!!

**చరణం 1:**

కరిమబ్బులు కమ్మే వేళ.. మెరుపు తీగే వెలుగూ..

కారు చీకటి ముసిరే వేళ.. వేగుచుక్కే వెలుగు!!

కరిమబ్బులు కమ్మే వేళ.. మెరుపు తీగే వెలుగూ..

కారుచీకటి ముసిరే వేళ.. వేగుచుక్కే వెలుగు!!

మతి తప్పిన కాకుల రొదలో మౌనమే వెలుగు..

మతి తప్పిన కాకుల రొదలో మౌనమే వెలుగు!!

దహియించే బాధల మధ్యన సహనమే వెలుగు!!

గోరంత దీపం.. కొండంత వెలుగు..

చిగురంత ఆశ.. జగమంత వెలుగు!!

## <u>చరణం 2:</u>

కడలి నడుమ పడవ మునిగితే.. కడదాకా ఈదాలి..

కడలి నడుమ పడవ మునిగితే.. కడదాకా ఈదాలి!!

నీళ్ళు లేని ఎడారిలో.. నీళ్ళు లేని ఎడారిలో..

కన్నీళ్ళైన తాగి బతకాలి!!

నీళ్ళు లేని ఎడారిలో.. కన్నీళ్ళైన తాగి బతకాలి!!

ఏ తోడూ లేని నాడు.. నీ నీడే నీకు తోడు!!

ఏ తోడూ లేని నాడు.. నీ నీడే నీకు తోడు!!

జగమంతా దగా చేసినా.. చిగురంత ఆశను చూడు!!

చిగురంత ఆశ.. జగమంత వెలుగు..

గోరంత దీపం.. కొండంత వెలుగు..

చిగురంత ఆశ.. జగమంత వెలుగు..